# టీ-మీడియా
మెయిన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 153
పేజీలు : 3

ఆదివారం 28 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## మోడీని, ఆర్ఎస్ఎస్‌ని ప్రశంసించిన దిగ్విజయ్ సింగ్

**టి మీడియా ,డిసెంబర్ 27 ,న్యూఢిల్లీ :**



ప్రధాని మోడీని, ఆయన వెనుకున్న ఆర్ఎస్ఎస్‌ను కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ప్రశంసిస్తూ శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం జరుగుతున్న వేళ దిగ్విజరు సింగ్ చేసిన ఈ పోస్టు రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది.దిగ్విజయ్ పోస్టు చేసిన ఫోటోలో.. బీజేపీ నేత ఎల్‌కే అద్వానీతో పాటు మోడీ కూడా ఉన్నారు. అద్వానీ కుర్చీలో కూర్చుంటే.. ఆయన ముందు నేలపై మోడీ కూర్చున్నారు. బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్న ఆ ఫోటోను దిగ్విజయ్ ట్వీట్ చేశారు. ఈ ఫోటోకి జతగా తాను ఖోరా సైట్‌లో ఆసక్తికరమైన ఫోటోని కనుగొన్నానని, అట్టడుగు స్థాయిలో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, జన సంఘ్ నేతలు ఫోటోలో ఉన్నారని, నేలపై కూర్చున్న వ్యక్తి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అయ్యారని ఇది ఆ సంస్థ శక్తి అని, జై సియా రామ్ అంటూ దిగ్విజరు సింగ్ పోస్టు చేశారు.అయితే ఆ ఫోటోను 1996లో తీసినట్లు తెలుస్తోంది. గుజరాత్ సీఎంగా శంకర్ సింగ్ వాఘేలా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఆ ఫోటో తీసినట్లు భావిస్తున్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఉన్న నియంతృత్వ, అప్రజాస్వామిక విధానాలను దిగ్విజరు ఎక్స్‌పోజ్ చేశారని బీజేపీ నేత సీఆర్ కేశవన్ ఆరోపించారు. ప్రస్తుతం దిగ్విజయ్ సింగ్ చేసిన పోస్టు చర్చకు దారితీసింది.



## 21ఏళ్లకే చైర్‌పర్సన్ పీఠం

### .అతిపిన్న వయస్కురాలు

**టి మీడియా ,డిసెంబర్ 27 , కొట్టాయం :**

దేశంలోనే అతి చిన్న వయస్కురాలైన మున్సిపల్ చైర్?పర్సన్?గా కేరళకు చెందిన దియా బినూ నిలిచారు. కేరళలోని కొట్టాయం జిల్లాలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 21 ఏళ్లకే విజయం సాధించి, రికార్డ్ తిరగరాశారు. కౌన్సిల్‌లో జరిగిన నాటకీయ రాజకీయాల మధ్య ఆమె పదవిని కైవసం చేసుకున్నారు. పులిక్కకండం కుటుంబం, ఇతర స్వతంత్రుల కీలక మద్దతుతో యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలక పగ్గాలను చేజిక్కించుకుంది.

**యూడీఎఫ్?కి తోడైన మద్దతు**

ముగ్గురు స్వతంత్రులు బినూ పులిక్కకండం, ఆయన కుమార్తె దియా, ఆయన సోదరుడు బిజు యూడీఎఫ్‌కు తమ మద్దతును ప్రకటించడంతో పాలలోని రాజకీయ ముఖచిత్రం వేగంగా మారిపోయింది. దీంతో మున్సిపాలిటీలో దశాబ్దాలుగా కొనసాగుతున్న కేరళ కాంగ్రెస్ (ఎం) ఆధిపత్యానికి తెరపడింది. వీరి మద్దతుతో పాటు కాంగ్రెస్ రెబెల్ మాయా రాహుల్ మద్దతు కూడా తోడవడంతో, 26 మంది ̆భ్యులున్న కౌన్సిల్‌లో యూడీఎఫ్ బలం 14కు చేరింది.

**తొలి ఎన్నికలోనే ఘన విజయం**

మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ఎకనామిక్స్ డిగ్రీ పూర్తి చేసి, ఎంబీఏకు సిద్ధమవుతున్న దియా, ఏడాదే రాజకీయాల్లోకి ప్రవేశించి, తన తొలి ఎన్నికలోనే ఘన

2లో..

# ఆర్ఎస్ఎస్, బీజేపీ ఈ దేశానికి పట్టిన విషం

- సినీ నటుడు ప్రకాష్ రాజ్
- దోపిడీ ఆగాలంటే నిరంతర పోరాటాలు జరగాలి

**టి మీడియా ,డిసెంబర్ 27 ,విశాఖ బ్యూరో :**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ జాతీయ మహాసభల సందర్భంగా విశాఖలో ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాలు వెనుక ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 'శ్రామిక ఉత్సవ్' ఘనంగా ప్రారంభమైంది. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. 100 ఏళ్ళ ఉత్సవాలు ఆర్ ఎస్ ఎస్ చేసుకోడానికి ఏం సాధించారు.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వారు పాల్గొన్నట్టు ఒక్క పేరు ఎవరైనా చెప్పగలరా ? ఈ వందేళ్లలో వారు చెడ్డీ ల నుంచి ప్యాంటు లకు వచ్చారు.. అంతేకాదు..మీకు కమలం పువ్వు పైకి కనిపిస్తుంది. నేను దాని కింద ఉన్న విషపు వేళ్లను చూసి చెబుతున్నాను ఆర్ ఎస్ ఎస్ బీజేపీ ఈ దేశానికి పట్టిన విషం.".. అని, భారతదేశం సరోవరం అయితే అందులో బ్రహ్మ రాక్షసుడు ఆర్ ఎస్ ఎస్ అని సినీ నటుడు ప్రగతి శీల వాది ప్రకాష్ రాజ్ వ్యాఖ్యానించారు. సీఐటీయూ అలిండియా మహాసభలు 31 నుంచి జనవరి 4 వరకూ విశాఖలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ లో జరుగుతున్న సందర్భంగా 27 న శ్రామిక్ ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖకు శనివారం ప్రకాష్ రాజ్ విచ్చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో విశాఖ లోని దసపల్ల హెూటల్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు.మీడియా వారంతా ప్రకాష్ రాజ్ ను చూసి ఎలా వున్నారు సార్ అనగానే %ో% ఏముందన్నా కార్మికులు వారికోసం పోరాడే వారంటే నాకెంతో ఇష్టం.. సీఐటీయూ పిలవగానే విశాఖపట్నం వచ్చేశాను%ో% ' అని ప్రకాష్ రాజ్ అనడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు.. ఈరోజు నుంచి చాలా సాంస్కృతిక ఉత్సవాలు ఆట పాట కవులు రచయితలతో సందడిగా వారం రోజులకు పైగా ఉంటుందని సినిమా నటులను పిలవడం సహజం కదా అని ప్రకాష్ రాజ్ అంటూనే%ో% అయితే నేను నటుడుని మాత్రమే కాదు. అభ్యుదయ ఆలోచనలు ఆందోళనలకు అండగా ఉంటాను అన్నారు.. సీఐటీయూ వంటి గొప్ప పోరాట సంఘాలు పిలిస్తే రావడం నా బాధ్యత%ో% చెమట చుక్కకి ఓటమి ఉండదు.. అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు ప్రకాష్ రాజ్.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ చేస్తున్నాయి మీరేమంటారు ? అనగానే%ో%అమ్మేవాడు ఒకడు కొనేవాడు ఒకడు.. కళ్ళముందే వ్యాపారం జరుగుతుంది. ఎందుకంటే ప్రభుత్వాన్ని నడిపేవారే అమ్ముడుపోయారని.. పదేళ్లుగా విమానయాన రంగం పెద్దోళ్ళ చేతుల్లో ఉండడం వీరికి ప్రభుత్వాలు అమ్ముడుపోవడం కళ్లారా చూసామని విమర్శించారు. ఒకవేళ ప్రశ్నిస్తే పోలీసులు రాజ్యాంగ యంత్రం వారి చేతిలో ఉన్నాయి కదా పిడి చట్టాలు పెడతారు, స్థాన్ స్వామికి స్ట్రా కూడా ఇవ్వరు, గౌరీ లంకేశ్‌ని

మిగతా 3లో..



# ఉపాధి హామీ నోట్ల రద్దు లాంటి విపత్తు

- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**టి మీడియా ,డిసెంబర్ 27 , ఢిల్లీ బ్యూరో :**

కేంద్రంలోని ఎన్?డీఏ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్రామీణ పేదలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై ఆయన మండిపడ్డారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాలపైనా, పేదలపైనా జరిపిన 'విధ్వంసకర దాడి' అని అభివరి?ంచారు. నోట్ల రద్దు (డీమోనిటైజేషన్) సమయంలో ప్రధాని ఎలాగైతే ఏకపక్షంగా నిర?యం తీసుకున్నారో, ఇప్పుడూ అలాగే వ్యవహరించారని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది.

**నోట్ల రద్దులాంటి విపత్తు**

శనివారం దిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. "ప్రధాని మోదీ ఒక్క చేత్తో ఎంజీనరేగా నాశనం చేశారు. ఈ నిర?యం తీసుకునే ముందు ఆయన తన మంత్రివర్గ సహచరులను (కేబినెట్) కూడా సంప్రదించలేదు. అసలు విషయాన్ని అధ్యయనం చేయకుండానే పాత చట్టాన్ని రద్దు చేశారు. ఇది కచ్చితంగా నోట్ల రద్దు లాంటిదే. డీమోనిటైజేషన్ దేశాన్ని ఎలా దెబ్బతీసిందో, ఈ నిర?యం కూడా పేదలను, రాష్ట్రాలను అలాగే దెబ్బతీస్తుంది" అని రాహుల్ ధ్వజమెత్తారు.

**రాష్ట్రాలపై దాడి**



యూపీఏ హయాంలో తెచ్చిన ఉపాధి హామీ పథకం కేవలం ఒక పని కల్పించే పథకం మాత్రమే కాదని రాహుల్ గుర్తు చేశారు. "అది ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఒక అభివృద్ధి చట్టం. అలాంటి హక్కుల ఆధారిత చట్టాన్ని రద్దు చేయడం అంటే, దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేయడమే. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. ఈ నిర?యాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. విపక్షాలన్నీ మాకు మద్దతుగా నిలుస్తాయని నమ్ముతున్నాను" అని రాహుల్ స్పష్టం చేశారు.

**జనవరి 5 నుంచి 'ఉపాధి హామీ బచావో'**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్రంపై నిప్పులు చెరిగారు. "మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీని పర్యవసానాలను ప్రభుత్వం కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ చట్టం పేదలను అణిచివేయడానికి తెచ్చిందే తప్ప, వారికి మేలు చేయడానికి కాదు. అందుకే జనవరి 5వ తేదీ నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'ఉపాధి హామీ బచావో అభియాన్' (ఉపాధి హామీ రక్షణ ఉద్యమం) చేపడుతున్నాం. వీధుల్లోనూ, పార్లమెంటులోనూ దీనిపై పోరాడుతాం" అని ఖర్గే ప్రకటించారు.

**రాష్ట్రాలకు కొత్త భారం**

కొత్తగా తెచ్చిన 'వీబీ-జీ రామ్ జీ' చట్టంలోని నిబంధనలను ఖర్గే తప్పుబట్టారు. "ఈ కొత్త చట్టం ప్రకారం కేంద్రం, రాష్ట్రాల మధ్య నిధుల వాటా విధానం మారింది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే కేంద్రం ఈ ఏకపక్ష నిర?యం తీసుకుంది" అని ఖర్గే విమర్శించారు. ఉపాధి హామీ అనేది రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు' అని, దాన్ని లాక్కోవడం దారుణమని ఆయన అన్నారు.

**అసలేంటి ఈ కొత్త చట్టం**

20 ఏళ్లుగా అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఆమోదించింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కార్మికులకు 125 రోజుల వేతనంతో కూడిన పని దినాలను కల్పిస్తారు. అయితే పాత చట్టంలోని అనేక హక్కులను ఇందులో తొలగించారని, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.



## జిల్లాల పునర్విభజనపై సీఎం కీలక సమీక్ష

### 31న తుది నోటిఫికేషన్

**టి మీడియా ,డిసెంబర్ 27 , అమరావతి :**

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తుంది. ఇప్పటికే ప్రకటించిన 3 జిల్లాలతో 29కి పెరాగాల్సి ఉన్న జిల్లా సంఖ్య తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా కసరత్తు చేస్తుంది. ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చించారు. ఇప్పటికే ప్రకటించిన 3 జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు.అలాగే దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో, పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపే దిశగా చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గూడూరు నెల్లూరులో, రైల్వే కోడూరు తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేస్తున్నారు. మరోసారి సమావేశమై మంత్రివర్గం ముందుకు ఉపసంఘం ప్రతిపాదనలు తీసుకురానుంది. క్యాబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31న తుది నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్?, అనిత, నారాయణ హాజరు అయ్యారు.అయితే గత నెల 27న జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై నెల రోజులపాటు అభ్యంతారాలను స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం, నేటితో గడువు ముగుస్తుంది. రోజులపాటు అభ్యంతారాలను స్వీకరించిన రాష్ట్ర ప్రభుత్వం, నేటితో గడువు ముగుస్తుంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతారాలపై మంత్రులు, అధికారులతో ముఖ్య మంత్రి చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు రాగా ప్రభుత్వం

మిగతా 3లో..



## న్యూ ఇయర్ వేళ దిల్లీలో భారీ ఆపరేషన్

- 285 మంది అరెస్టు

**టి మీడియా ,డిసెంబర్ 27 , ఢిల్లీ బ్యూరో :**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో దిల్లీలో ఆపరేషన్ ఆఘాత్ 3.0 పేరిట పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా నేరస్థులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్సైజ్ , మత్తుపదార్థాల నియంత్రణ చట్టం, జూద నిరోధక చట్టం కింద 285 మంది నిందితులను అరెస్ట్ చేశారు. భారీగా ఆయుధాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 21 నాటు తుపాకులు , 20 తూటాలు, 27 కత్తులు, 12 వేల 258 క్వార్టర్ల అక్రమ మద్యం, 6 కిలోల గంజాయి ఉన్నాయి. నిందితుల నుంచి 2 లక్షల 30 వేల నగదు, 310 మొబైల్ ఫోన్లు, 231 ద్విచక్ర వాహనాలు, ఒక ఫోర్ వీలర్ స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మరో 504 మందిని అదుపులోకి తీసుకున్నారు.

**నేరాలను కట్టడి చేయాలనే**

ఆపరేషన్ ఆఘాత్ 3.0? గురించి పూర్తి వివరాలను ఆగ్నేయ దిల్లీ ప్రాంత డీసీపీ హేమంత్ తివారీ వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ఈ ఆపరేషన్?ను చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే డ్రగ్స్, జూదం, ఇతర నేర కార్యకలాపాలను నివారించడానికి

మిగతా 3లో..

# చుట్టుముడుతున్న కేసులు

- కేసీఆర్ యాక్టివ్ అందుకే

**టి మీడియా ,డిసెంబర్ 27 , హైదరాబాద్ బ్యూరో:**



బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయంగా యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. పదిహేను రోజుల్లో మూడు బహిరంగసభలు పెడతామని అంటున్నారు. ఇలా చెప్పి వారం అవుతోంది కానీ ఇప్పటి వరకూ ఒక్క బహిరంగసభ తేదీని ఖరారు చేయలేదు. ఎక్కడ పెట్టాలో కూడా నిర్ణయించలేదు. కానీ కేసీఆర్ మాత్రం సమావేశాల పేరుతో హడావుడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అసలు లేని ఇషుుయను తెరపైకి తెచ్చి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కృష్ణా నీటి విషయంలో కొత్తగా ఎలాంటి డెలవప్‌మెంట్స్ లేకపోయినా ఎప్పుడో జరిగిపోయిన వాటితో హడావుడి చేస్తున్నారు. ఇదంతా ఎందుకు అన్న సందేహం చాలా మందికి వస్తున్నా.. సమాధానాలు మాత్రం ఇప్పుడే మెల్లమెల్లగా తెలుస్తున్నాయి.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఖాయమని ప్రచారం**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ దాదాపుగా పూర్తయిందనుకున్న దశలో తెలంగాణ ప్రభుత్వం అనూహ్యగా సీనియర్ ఐపీఎస్ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటు చేసింది. ఏమీ దొరకక సిట్ ను ఏర్పాటు చేసిందని అనుకున్నారు.కానీ పెద్ద స్థాయి వ్యక్తులను విచారణకు పిలవాలన్నా..అరెస్టులు చేయాలన్నా ఆ స్థాయి అధికారులు ఉండాలన్న ఉద్దేశంతో సజ్జనార్‌కు అవకాశం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఆయన కూడా సీరియస్ గానే ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేసీఆర్, కేటీఆర్ లతో సన్నిహితంగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అలాంటిదేమీ గుర్తుండనట్లుగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ విషయం కేసీఆర్ గుర్తు పట్టేశారని అందుకే ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు.

**నోటీసుల్ని బట్టే బహిరంగసభల తేదీలు**

పదిహేను రోజుల్లో బహిరంగసభలు అని కేసీఆర్ ప్రకటించినప్పటికీ ఆ తేదీలు.. ట్యాపింగ్ కేసులో సిట్ నుంచి వచ్చే నోటీసుల్ని బట్టి ఉంటాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డిజిల్లాలకు చెందిన నేతల్ని ఫామ్ హౌస్ కు పిలిపించి మాట్లాడారు కేసీఆర్. కానీ తేదీలను ఖరారు చేయలేదు. 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని అవి అయిపోయాక బహిరంగసభల తేదీలను ఖరారు చేద్దామని చెప్పారు. ఆ లోపే పోలీసుల నోటీసులు వస్తే దానికి తగ్గట్లు బహిరంగసభలు నిర్వహించనున్నారు. తాము జనాల్లోకి వస్తూంటే భయపడి అడ్డుకోవడానికి కేసులు, నోటీసులు అని ఆరోపించడానికి బాగుంటుందని అనుకుంటున్నారు.

**అరెస్టుల భయంతోనే తిట్లందుకుంటున్నారా**

రెండేళ్లుగా కేసీఆర్ పెద్దగా మాట్లాడలేదు. కానీ ఇప్పుడు ప్రెస్మీట్లు పెట్టి తిట్లందుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా కౌంటర్ ఇస్తే. .. మరింతగా తిడుతున్నారు. ఇది రెచ్చగొట్టే వ్యూహమా లేకపోతే కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోతున్నారా అన్నది రెండు వర్గాలకే తెలుసు. కానీ రాజకీయం మాత్రం మారిపోయింది. ఇష్టం వచ్చినట్లుగా తిట్టుకుంటున్నారు. దీనికి బ్యాక్ గ్రౌండ్ మాత్రం తెర వెనుక కదులుతున్న కేసుల వ్యవహారమే అనుకోవచ్చు.



## అప్పులలోనూ అభివృద్ధి ఆగదు

- డిప్యూటీ సీఎం భట్టి ,మంత్రి పొంగులేటి
- సబ్ స్టేషన్ ప్రారంభం.మరో దానికీ శంకుస్థాపన

**టీమీడియా,డిసెంబర్ 27,నేలకొండపల్లి (ఖమ్మం):**

"గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

**విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై

2లో..

# చెట్టుపై హెూటల్ వ్యాపారం, గుట్టపై వ్యవసాయం

## ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

**టి మీడియా ,డిసెంబర్ 27 , ఆదిలాబాద్:**
ఉన్నచోటే ఉపాధి పొందాలంటే ఈ పోటీ ప్రపంచంలో అంత సులువేం కాదు. రంగం ఏదైనా సృజనాత్మకత లేకుంటే ప్రత్యేకంగా నిలవలేం. ప్రతికూలతలు, సమస్యలు ఉన్నాయని, చిన్న సమస్యలు ఎదురయ్యాయని వెనకడుగేస్తే మెరుగైన జీవనానికి ముందడుగు పడదు. లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రయాణించే వారు మనచుట్టూ ఎందరో కనిపిస్తుంటారు. అలా స్ఫూర్తిగా నిలుస్తున్న యువకుల ప్రస్థానమిదీ.



**విఫలమైనా పట్టువిడవక**
ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలోని నిర్మల్‌కు చెందిన కొప్పుల రాహుల్ బీటెక్ పూర్తిచేశారు. చదువు పూర్తైన తర్వాత ఒకటి, రెండు వ్యాపారాల్లో అడుగుపెట్టినప్పటికీ విఫలమయ్యారు. ఈ క్రమంలోనే హిమాచల్‌ప్రదేశ్‌లోని జిబి ప్రాంతంలో పచ్చదనం, అక్కడి ప్రకృతి అందాలు అతడిని మైమరిపింపజేశాయి. అక్కడ ఉండేందుకు హెూటళ్లు, కాటేజీలు లాంటి సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో చెట్లనే ఆధారంగా చేసుకొని హెూటల్ వ్యాపారాన్ని ప్రారంభించాలనుకున్నారు. ఇందుకోసం అడవుల్లో లభించే దియోదార్ సెడర్ అనే చెట్టు కాండాలను ఉపయోగించి 'ది హిడెన్ బర్రో' పేరిట నాలుగు ట్రీ హౌస్‌లను రాహుల్ సిద్ధం చేశారు. ఒక్కోదాంట్లో ఓ కుటుంబం విడిది చేయగలిగే విధంగా వసతులను కల్పించారు. కింద భూమి, పైన ఆకాశం, చుట్టూ పచ్చని చెట్లు ప్రకృతి ఒడిలో ఉన్నామన్న అద్భుత భావన పర్యాటకులను ఆకర్షించింది. దీంతో దీనిని సందర్శించేవారి సంఖ్య పెరిగింది. టూరిస్ట్?ల రద్దీకి అనుగుణంగా కాటేజీలను క్రమంగా విస్తరించారు. దీంతో దినదినాభివృద్ధి చెందారు.

**కేఫ్?తో సరికొత్త రుచులను పంచుతూ**
ది పింక్ పాంథర్ పేరిట కేఫ్‌ను ప్రారంభించి హిమాచల్ రుచులు, క్రియేటివ్ కాఫీలతో సరికొత్త అనుభూతులను పంచుతున్నారు. అతడు అందరిలా కాకుండా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నాడు. ఓ వైపు తనకు ఇష్టమైన రంగంలో రాణిస్తూ తన వంతుగా కొంతమందికి ఉపాధినీ కల్పిస్తున్నాడు. లక్ష్యం స్పష్టంగా ఉంటే అసాధ్యమైనదాన్ని కూడా సుసాధ్యం చేయొచ్చని నిరుపిస్తున్నాడు రాహుల్. తెలియని ప్రదేశం, పరిచయం లేని వ్యాపారం, కనిపించని ప్రోత్సాహం అయినా రాహుల్? పట్టుదలగా ప్రయత్నించి విజయం అందుకున్నారు. కుంటిసాకులతో అవకాశాలను దూరం చేసుకునే ఎంతోమంది యువతకు అతడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

**సానుకూలతతో జయించలేమా**
చాలా మంది తమ జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న కష్టాలకే చతికిల పడిపోయి, నా రాత ఇంతే అని అనుకుంటుంటారు. కానీ పరిస్థితులు ఎలా ఉన్నా సాధించాలనే తపన, ఆత్మవిశ్వాసం ఉంటే జీవితంలో ఎంతో సాధించవచ్చు అనేందుకు ప్రతికూలతల మధ్య వ్యవసాయం చేస్తున్న ఈ యువ రైతు గంగాధర్ జీవితమే ఉదాహరణ. అతడి స్టోరీ ఏంటో తెలుసుకుందాం.నిర్మల్? జిల్లా మామడ మండలంలోని వాస్తాపూర్‌కు చెందిన ఈయనకు గుట్టను ఆనుకొని ఎత్తైన ప్రదేశంలో కొంత భూమి ఉంది. అక్కడ విద్యుత్తు సౌకర్యం లేదు. ఎడ్ల బండి సైతం చేనుకు వెళ్లేందుకు అవకాశం లేదు. అయినా రెక్కల కష్టంతో గుట్టమీద సేద్యం చేస్తున్నారు గంగాధర్. ఈ భూమిలో వర్షాధార పంటలే ఆధారం. వానాకాలంలో తనకున్నటువంటి నాలుగు ఎకరాల్లో పత్తి పంట సాగుచేస్తారు. అతి కష్టం మీద ఎద్దులను తీసుకెళ్లి అరక కడతారు. ఏరిన పత్తిని నెత్తి మోతన భార్య కాశీబాయితో కలిసి కింద వరకు తీసుకొస్తారు. వానలు పడితే పంట పండుతుంది. లేదంటే పెట్టిన పెట్టుబడీ చేతికి రాదు. అయినప్పటికీ వారు ఏనాడూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. ఆ నేలనే నమ్ముకుని సేద్యం చేస్తున్నారు. ఏటా అదృష్టాన్ని పరీక్షించుకుంటారు గంగాధర్. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. మైదాన ప్రాంతంలో నివసిస్తూ చిన్నాచితకా కష్టాలకే కుంగిపోతున్న వారికి ఇతని జీవితం ఓ స్ఫూర్తి పాఠం.

# నేరాలు తగ్గాయి

• **నివేదిక విడుదల చేసిన సజ్జనార్**

**టి మీడియా ,డిసెంబర్ 27 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ నగర పోలీసులు గత ఏడాదితో పోలిస్తే 2025లో మొత్తం నేరాల సంఖ్యలో 15శాతం తగ్గుదల నమోదైనట్లు నివేదించారు. ఇది శాంతిభద్రతల అమలు సామర్థ్యం, ప్రజల భద్రతలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. కమిషనర్ వి.సి. సజ్జనార్ విడుదల చేసిన వార్షిక నేర నివేదిక 2025ను విడుదల చేశారు. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని సీపీ తెలిపారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో మనం ముందున్నామని సూచించారు.తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల గ్యాంగులు భయపడుతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాలు 8 శాతం తగ్గాయని వివరించారు. మహిళలపై నేరాలు 6 శాతం మేర తగ్గాయన్నారు. ఈ ఏడాది పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధిక లాభాలు వస్తాయనే మాటలు నమ్మి మోసపోవద్దని సజ్జనార్ సూచించారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. డ్రగ్ నియంత్రణకు మరిన్ని టీమ్ లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వచ్చే ఏడాది జోనల్ వారీగా టీమ్ లు ఏర్పాటు చేస్తామన్నారు.గతేడాది రేప్ కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 కేసులు నమోదయ్యాయని తెలిపారు. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166కు తగ్గాయన్నారు. ప్రాపర్టీ వివాద కేసులో కూడా 64 శాతం మేర తగ్గాయని పేర్కొన్నారు. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులసంఖ్య 20 శాతం మేర తగ్గిందని స్పష్టం చేశారు. న్యూఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలని సజ్జనార్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించాలని ఆయన సూచించారు. మద్యం సేవించిన వారు బయటకు రావొద్దని సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిదని ఆయన సూచించారు. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతామని సజ్జనార్ తెలిపారు.




## జోనల్ కమిషనర్‌కీ శుభాకాంక్షలు

• **తెలిపిన గుబ్బల లక్ష్మీనారాయణ**

**టీ మీడియా, డిసెంబర్ 27,మేడ్చల్:**
డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా కొత్తగా డివిజన్లను పెంచుతూ నూతన జోనల్ కమిషనర్లను నియమించిన సందర్భంగా, కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నూతన జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝూని సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, కుత్బుల్లాపూర్ జోన్ అభివృద్ధి దిశగా సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి, ప్రభాకర్ , కిషోర్ కుమార్ గారు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి గొంతులో ప్లాస్టిక్ డబ్బా

• **ప్రాణాలు కాపాడిన వైద్యులు**

**టి మీడియా ,డిసెంబర్ 27 , కాకినాడ :**
ప్రమాదవశాత్తు చిన్న ప్లాస్టిక్ డబ్బాను మింగిన ఎనిమిది నెలల చిన్నారి ప్రాణాలను కాకినాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) వైద్యులు కాపాడి, అందరితో శభాష్? అనిపించుకుంటున్నారు. వైద్య బృందం సకాలంలో స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడారు. సమన్వయంతో చేసిన ప్రయత్నాల వల్ల ప్రాణాంతక ప్రమాదం తప్పింది. అసలు ఏం జరిగిందో తెలుసుకుందాం.

**తల్లిదండ్రులు లేని సమయంలో**
ఆసుపత్రి అధికారుల ప్రకారం, అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, దమనాపల్లి గ్రామానికి చెందిన పాండల్, విజయదుర్గలకు ఎనిమిది నెలల చిన్నారి ఉంది. మూడు రోజుల కింద విజయదుర్గ అనారోగ్యం కారణంగా జీజీహెచ్‌లోని న్యూరో-మెడిసిన్ విభాగంలో చేరి, ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెతో పాటు కుమార్తె కూడా అక్కడే ఉంది. శుక్రవారం వైద్య పరీక్షల నిమిత్తం తల్లిదండ్రులు ఇద్దరూ బిడ్డను వార్డులోనే ఉంచి వైద్యుని వద్దకు వెళ్లారు. ఆ సమయంలో చిన్నారి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న మెంతోప్లస్ బామ్ డబ్బాను మింగింది. ఊపిరాడక ఇబ్బంది పడింది. చిన్నారి ఇబ్బంది పడటాన్ని గమనించిన వార్డులో ఉన్న ఇతర రోగులు, సహాయకులు వెంటనే ఆ చిన్నారిని అత్యవసర విభాగానికి తరలించారు.

**తక్షణమే స్పందించి వైద్యం అందించారు**
చిన్నారిని అత్యవసర విభాగానికి తీసుకువచ్చేసరికి, పాప నోటి నుంచి రక్తం కారుతోంది. దానితో ఆ చిన్నారి అపస్మారక స్థితిలోకి చేరింది. వెంటనే అక్కడ విధుల్లో ఉన్న సీఎంవో డాక్టర్ సుష్మ తక్షణమే స్పందించారు. ఆసుపత్రిలో ఉన్న ఇతర వైద్యులు డా. సత్యవాణి, డా. మాణిక్యం, డా. కాంతిమా సాయంతో పాప గొంతులో అడ్డుపడిన డబ్బాను చాకచక్యంగా బయటకు తీసి, ప్రాణాపాయస్థితి నుంచి ఆ చిన్నారిని కాపాడారు.గాలి లోపలికి వెళ్లకుండా ప్లాస్టిక్? డబ్బా అడ్డంగా ఉండిపోయింది, ఏమాత్రం కొంచెం ఆలస్యం జరిగినా ఊపిరాడకపోయే ప్రమాదం ఉండేదని వైద్యులు తెలిపారు. డబ్బాను బయటకు విజయవంతంగా తీసిన తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయు)కి తరలించారని చెప్పారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి నిలకడగా ఉంది అంతేకాకుండా చికిత్సకు కూడా బాగా స్పందిస్తోంది. డబ్బా ఇరుక్కుపోవడం వలన చిన్నారి గొంతుకకు గాయమైంది. దాని వల్ల ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చిన్నారిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచాం" -డాక్టర్ వెంకటేశ్వర్లు, శిశువైద్య నిపుణుడు



**వృత్తి నైపుణ్యానికి, అంకితభావానికి ప్రశంసలు**
ఇటువంటి క్లిష్ట సందర్భంలో సమయస్ఫూర్తితో తక్షణ చర్యలు చేపట్టి, చిన్నారి ప్రాణాలను కాపాడిన వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి, ఇతర సీనియర్ అధికారులు అభినందించారు. ప్రాణాలను కాపాడటంలో బృంద సమిష్టి కృషి, అత్యవసర సంసిద్ధతల ? ప్రాముఖ్యతను ఇటువంటి సంఘటనలు నొక్కి చెబుతాయని డాక్టర్ లావణ్యకుమారి పేర్కొన్నారు. అంతేకాకుండా ఆమె బృందంలో ఉన్న వారి వృత్తి నైపుణ్యాన్ని, అంకితభావాన్నికూడా ప్రశంసించారు. ఇటువంటి ప్రాణాంతక ప్రమాదాలు మళ్లీ జరగకుండా నివారించడానికి, ముఖ్యంగా ఆసుపత్రి వార్డులలో, చిన్న వస్తువులను పసిపిల్లలకు అందుబాటులో ఉంచకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తల్లిదండ్రులకు సూచించారు.

## 21ఏళ్లకే చైర్‌పర్సన్ పీఠం

(మొదటిపేజీ తరువాయి..)
విజయం సాధించారు. ఇప్పుడు ఆమె తన తండ్రికి చెందిన స్వతంత్రుల కూటమికి, యూడీఎఫ్‌కు మధ్య కుదిరిన అధికారాన్ని పంచుకునే ఒప్పందంలో భాగంగా ఉన్నత పదవిని చేపట్టారు.




**అధికారాన్ని నిర్ణయించే శక్తిగా పులిక్కకండం కుటుంబం**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో యూడీఎఫ్ గానీ, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) గానీ పూర్తి మెజారిటీ సాధించలేదు. యూడీఎఫ్ పది స్థానాలు, ఎల్‌డీఎఫ్ పదకొండు స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో స్వతంత్ర అభ్యర్థులు ముఖ్యంగా పులిక్కకండం కుటుంబానికి చెందిన ముగ్గురు అధికారాన్ని నిర్ణయించే శక్తిగా మారారు. రెండు దశాబ్దాలుగా వివిధ రాజకీయ పక్షాల తరపున పాలకు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ కౌన్సిలర్ బినూ పులిక్కకండం పెట్టిన పలు షరతులకు యూడీఎఫ్ అంగీకరించింది. ఈ ఒప్పందంలో భాగంగా, తొలి విడతలో దియా చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ రెబెల్ మాయా రాహుల్ వైస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. చరిత్రాత్మకంగా పాలలో అత్యంత బలమైన శక్తిగా ఉన్న కేరళ కాంగ్రెస్ (ఎం) 1985 తర్వాత ప్రతిపక్షంలోకి నెట్టబడటం ఇదే మొదటిసారి.

**ఆ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కీలకమైంది**
పాల రాజకీయాల్లో సుపరిచితమైన వ్యక్తి బినూ పులిక్కకండం, ఈ ఏడాది స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి ముందు కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీలలో పనిచేశారు. 2015లో, పాలలో మొట్టమొదటి బీజేపీ స్థానాన్ని గెలుచుకుని ఆయన చరిత్ర సృష్టించారు. ఐదేళ్ల తర్వాత, మున్సిపాలిటీలో సీపీఎం మద్దతుతో గెలిచిన ఏకైక కౌన్సిలర్‌గా నిలిచారు. అయితే ఆ సమయంలో ఆయనకు చైర్‌పర్సన్ పదవి దక్కలేదు. కేరళ కాంగ్రెస్ (ఎం) కార్యకర్త యూత్ ఫ్రంట్ (ఎం) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడైన అతని సోదరుడు బిజు కూడా ఈ సంవత్సరం స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. యూడీఎఫ్ వారి మూడు వార్డులలో అభ్యర్థులను నిలబెట్టకపోవడంతో, పులిక్కకండంల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారింది.

**చైర్‌పర్సన్ రికార్డ్ బ్రేక్**
దియా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, కొండోట్టి మునిసిపాలిటీకి చెందిన నిదా షాహీర్ 26 ఏళ్ల వయసులో చైర్‌పర్సన్‌గా ఉన్న రికార్డును ఆమె అధిగమించారు. ఇటీవలి సంవత్సరాలలో, కేరళలో అనేక మంది యువ నాయకులు కీలక పాత్రలు పోషించారు. తిరువనంతపురం మేయర్ ఆర్య రాజేంద్రన్ అరువాప్పులం పంచాయతీ అధ్యక్షురాలు రేష్మా మరియం రాయ్, ఇద్దరూ బాధ్యతలు స్వీకరించినప్పుడు వారి వయసు కూడా 21 సంవత్సరాలు.

## డిప్యూటీ కమిషనర్‌గా వెంకటేశ్వర నాయక్ బాధ్యతలు

**టీమీడియా,డిసెంబర్ 27,మేడ్చల్:**
జీహెచ్ఎంసీ పరిధిలో కుత్బుల్లాపూర్ జోన్ నూతనంగా కావడం తో ఈ సందర్భంగా సర్కిల్ నెంబర్ 59 దుండిగల్ నూతన డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, దుండిగల్ సర్కిల్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



## అప్పులలోనూ అభివృద్ధి ఆగదు

(మొదటిపేజీ తరువాయి...)
ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గ ృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

**ఏప్రిల్ లో రెండో విడత**
సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

**నిరంతరాయంగా సంక్షేమ పథకాలు**
మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర? కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసు

• **పరారీలో టాలీవుడ్ ప్రముఖ నటి సోదరుడు**

**టి మీడియా ,డిసెంబర్ 27 , హైదరాబాద్ బ్యూరో :**
మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్?సింగ్ పరారీలో ఉన్నట్లు సమాచారం. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 19న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని పోలీసులు అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్ ప్రీత్?సింగ్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గత సంవత్సరం కూడా అమన్ ప్రీత్?సింగ్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.



**ముంబయి నుంచి డ్రగ్స్ సరఫరా**
మాసబ్‌ట్యాంక్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తూ పట్టబడిన కేసులో దర్యాప్తు కొనసాగుతుందని అమన్ ప్రీత్?సింగ్ వినియోగదారుడిగా ఉన్నట్లు వెస్ట్‌జోన్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈగల్ టీంతో కలిసి మాసబ్ ట్యాంక్ ఠాణా నుంచి రెండు టీమ్?లు పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రధాన నిందితులు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని ఇప్పటికే అరెస్టు చేశామని, వారికి ముంబాయి నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు ఆఫ్రికన్ మహిళలను సైతం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వినియోగదారుల్లో అమన్ ప్రీత్?సింగ్?తో పాటు మరో ముగ్గురు ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. డ్రగ్స్ కేసులో రకుల్‌ప్రీత్ సోదరుడు నిందితుడిగా ఉన్నాడు. అమన్‌ప్రీత్ ఏ7గా ఉన్నాడు. అమన్‌ప్రీత్ సహా నలుగురు పరారీలో ఉన్నారు. ఈ నెల 19న నితిన్ సింగానియా, శ్రానిక్‌ను అరెస్టు చేశాం. నితిన్, శ్రానిక్ నుంచి అమన్‌ప్రీత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. డ్రగ్స్ సేవిస్తూ గతంలోనూ పట్టుబడ్డాడు. నిందితుల కోసం రెండు బృందాలు గాలిస్తున్నాయి." - శ్రీనివాస్, వెస్ట్‌జోన్ డీసీపీ

**డ్రగ్స్ కేసు విచారణ బాధ్యతను అకున్ సభర్వాల్‌కు అప్పగించాలి**
తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. అకున్ సభర్వాల్ ఆధ్వర్యంలోని నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది? ప్రశ్నించారు?. నాటి డ్రగ్స్ కేసులో ప్రముఖుల పేర్లు బయటకొచ్చాయని, కేసీఆర్ కుటుంబసభ్యులూ డ్రగ్స్ తీసుకున్నారని కొందరు వాంగ్మూలమిచ్చారని అన్నారు. నిందితుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియోలు రికార్డు చేశారని గుర్తు చేశారు. నాటి డ్రగ్స్ కేసును కేసీఆర్ ప్రభుత్వం నీరు గార్చిందని ఆరోపించారు. అకున్ సభర్వాల్‌ను డ్రగ్స్ కేసు విచారణ నుంచి తప్పించారని, అకున్ సేకరించిన ఆధారాలను నాటి సీఎస్ సోమేశ్ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అకున్ సభర్వాల్ సేకరించిన ఆధారాలు ఏమయ్యాయి? అడిగారు. తక్షణమే సోమేశ్‌కుమార్‌ను విచారించాలని డిమాండ్ చేశారు. ఈగల్ బృందంలో కొందరు డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపించారు. అకున్ సభర్వాల్‌కు డ్రగ్స్ కేసు విచారణ బాధ్యత తిరిగి అప్పగించాలని కోరారు.

# దారి చూస్తే ఆహ్లాదం

## అడుగడుగునా పొంచి ఉన్న ప్రమాదం

**టి మీడియా ,డిసెంబర్ 27 , జహీరాబాద్ :**
జహీరాబాద్-బీదర్ అంతర్రాష్ట్ర రహదారిపై జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలు ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. జహీరాబాద్ పట్టణ శివారులోని రైల్వే గేటు సమీపంలో ఇటీవల లారీ, కారు ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. న్యాల్‌కల్ మండలం గణేశ్‌పూర్ వద్ద సోమవారం ద్విచక్ర వాహనాన్ని కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంత ప్రయాణికులు బీదర్ నుంచి హైదరాబాద్, బెంగళూరు పట్టణానికి రాకపోకలు సాగించాలంటే ఈ రహదారి ప్రధానం. దీంతో ఇది ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. తరచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరు దివ్యాంగులుగా మారుతున్నారు. అయినా ప్రమాదాల నివారణపై అధికారులు దృష్టి సారించడం లేదు.

**గుంతలు ఎత్తుపల్లాలతో ఉన్న రోడ్డు**
ఈ రహదారి పాత ఆర్టీఏ చెక్‌పోస్టు నుంచి బీదర్ వరకు 32 కి.మీ పొడవు ఉంటుంది. జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల మీదుగా తెలంగాణ పరిధిలో 19 కి.మీ. ఉంటుంది. కాగా 13 కి.మీ. బీదర్ కర్ణాటకలోకి వస్తుంది. జిల్లా పరిధిలోకి వచ్చే 19 కి.మీ. దారి మలుపులు, గుంతలు, ఎత్తుపల్లాలుగా ఉంది. ఎక్కడా సూచికలు ఏర్పాటు చేయలేదు. బీదర్ జిల్లా పరిధిలో బోర్డులు ఏర్పాటు చేశారు.నాలుగు వరుసలుగా విస్తరిస్తామంటూ గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, అప్పటి మంత్రి హరీశ్‌రావు పలుమార్లు ప్రకటనలు చేశారు. అయినప్పటికీ ఎలాంటి లాభం లేదు. రెండేళ్ల క్రితం జాతీయ రహదారుల సంస్థ వికారాబాద్ జిల్లా మన్నెగూడ-తాండూరు మీదుగా జహీరాబాద్-బీదర్ రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్లు ప్రకటించినా ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు.

**ప్రమాదకర ప్రదేశాలు**
జహీరాబాద్ రైల్వే గేటు, దర్గా, డిడ్గి, కొత్తూర్(బి), న్యాల్‌కల్ మండలం హుసెల్లి, గణేష్‌పూర్, మెటల్‌కుంట, గంగ్వార్, మిర్జాపూర్(బి) ప్రదేశాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ 15 ప్రమాదాల్లో 10 మందికి పైగా మృతి చెందారు. 22 మందికి పైగా గాయాలయ్యాయి.

**నివారణ చర్యలు**
ఈ ప్రమాదాలను నివారించడానికి నాలుగు వరుసలుగా విస్తరించడం, సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్ల ఏర్పాటు చేశారు. అలాగే ఈ రహదారిపై ప్రయాణం చేసే వారు నిబంధనలను పాటించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ రహదారిని జాతీయ రహదారి అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్ణయిస్తాం. సూచికలు, రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాల్లో గుంతలకు మరమ్మతు చేయిస్తాం." - శ్రీనివాస్, ఏఈ, రోడ్లు, భవనాల శాఖ జహీరాబాద్ద్వరగా గమ్య స్థానం చేరుకోవాలని అడ్డదారి ప్రయాణం, రహదారులన్నీ ఖాళీగా ఉన్నాయనే ఆలోచనతో దూకుడుగా బండి నడపడం, వీటితో పాటు మితిమీరిన వేగం వందలాది ప్రాణాలను బలి తీసుకుంటోంది. రహదారిపై జాగ్రత్తగా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అందుకే వాహనం నడిపే వారు రోడ్డు పక్కన ఉండే సూచికలు గమనించుకుంటూ జాగ్రత్తగా నడపాలి. మితిమీరిన వేగంతో బండి నడపడం వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ యంత్రాంగం ప్రమాదాల నివారణకు కృషి చేస్తోంది. రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తుంది. కేసులు నమోదు చేయడంతో పాటు అవగాహన కూడా కల్పిస్తోంది.



## పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ

**టీ మీడియా ,డిసెంబర్ 27, పెబ్బేరు :**
మండలంలోని రంగాపురం గ్రామంలో పశువుల్లోనట్టల నివారణకు గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ లైవ్ అసిస్టెంట్ శివాజీ మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ రైతులు విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి సాగర్ దాది రాముడు కటికల ఎల్లస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు బాలస్వామి(చిన్నోడు) యాదవ సంఘం అధ్యక్షుడు దాది శేఖర్ శంకర్ రెడ్డి పులేందర్ రెడ్డి గొల్ల మన్యం దారపోగు వెంకటేష్ ప్రకాష్ చారి దేవర్ల బీసుపల్లి బెరికి లక్ష్మన్న గడ్డం శేఖర్ బన్నీ నక్క గోవిందు బెరికి రాజశేఖర్ యుగంధర్ కటికల బాలయ్య శివ పశు వైద్య సిబ్బంది కరుణాకర్ జలీల్ పాల్గొన్నారు పాల్గొన్నారు



# రద్దీ కష్టాల నుంచి కాస్త ఉపశమనం

## తిరుపతిలో ఉదయమే టోకెన్ల జారీ

**టి మీడియా ,డిసెంబర్ 27 , తిరుపతి :**

శ్రీవారి దర్శనార్ధం వచ్చిన సర్వదర్శన భక్తుల కష్టాలు శుక్రవారం కాస్త తగ్గుముఖం పట్టాయి. వారాంతం రద్దీ నేపథ్యంలో తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల కోసం పెద్ద ఎత్తున భక్తులు వేచి ఉండాల్సి వస్తోంది. ఏడాది కాలంగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో టోకెన్లు ఇస్తున్నారు.గతంలో అర్ధరాత్రి తరువాత ఇచ్చేవారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని 3 రోజులుగా ఉదయం 10 గంటల నుంచే ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో కోటా పూర్తి అయిన వెంటనే మిగిలిన వారు తిరుమల వైకుంఠం-2కు చేరుకుంటున్నారు. శుక్రవారం గతంలో ఎన్నడూ లేని విధంగా ఉదయం 7:30 గంటలకే టోకెన్ల పంపిణీ ప్రారంభించారు. 13 వేల టోకెన్లు 3 గంటల్లోపే పూర్తికావడంతో మిగిలిన భక్తులు నేరుగా తిరుమలకు ప్రయాణమయ్యారు. రానున్న రోజుల్లో కూడా ఇదే విధానం అనుసరించాలని పలువురు అభిప్రాయపడ్డారు.మరోవైపు వరుస సెలవులు కావడంతో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద 10,000 సర్వదర్శన టోకెన్లు ఇచ్చారు. భక్తులు 40 వేలకు వచ్చినట్లు అంచనా. దీంతో భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది.శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడక వెళ్లే భక్తులకు జారీ చేసే టోకెన్లు అయిపోగానే సర్వదర్శన టోకెన్ల కేంద్రాల వైపు దూసుకొచ్చారు. దీంతో తోపులాట చోటు చేసుకొని, భక్తులు ఇబ్బందులు పడ్డారు. చంటిపిల్లల తల్లులు, మహిళలు, వృద్ధులకు కాసేపు ఊపిరాడని పరిస్థితులు ఎదురయ్యాయి. మరోవైపు అలిపిరి తనిఖీ కేంద్రం నుంచి నంది కూడలి వరకు ట్రాఫిక్? రద్దీతో భక్తుల వాహనాలు స్తంభించాయి.



**నిరంతరం పర్యవేక్షిస్తూ**

సర్వదర్శన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి క్యూలైన్‌లో శిలాతోరణం వరకూ వేచి ఉన్నారు. రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. తాగునీరు, పాలు, టీ, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకులు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. టీటీడీ అధికారులు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించింది. క్యూలైన్లు నిండిపోవడంతో భక్తులు నిన్న ఉదయం రావాలంటూ టీటీడీ సూచించింది. తిరుమలలో గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. వసతి దొరకని వారు యాత్రికుల సముదాయాలు, శ్రీవారి ఆలయం, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాధారణ షెడ్లలో సేద తీరుతున్నారు.

**తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు**

మరోవైపు తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనంలో దర్శించుకోవాలని భక్తులు కోరుకుంటారు. అయితే ఈసారి టీటీడీ మొదటి 3 రోజులు దర్శనానికి భక్తులను లక్కీ డిప్? ద్వారా ఎంపిక చేసింది. ఈ మూడు రోజులు లక్కీ డిప్?లో టోకెన్లు పొందిన వారికి మాత్రమే దర్శనం కల్పించనున్నారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి మాత్రం రూ.300తో టోకెన్లు పొందిన వారు, సామాన్య భక్తులు స్వామివారిని దర్శించుకోవచ్చని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి 3 రోజులు రూ.300 దర్శనం టిక్కెట్లలతో పాటు శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా అన్ని రకాల సిఫార్సు దర్శనాలు రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.

## రూ.3.08 కోట్ల బిల్లు బకాయి

- దుర్గగుడికి విద్యుత్తు సరఫరా నిలిపివేత



**టి మీడియా ,డిసెంబర్ 27 , విజయవాడ :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకీలాద్రికి విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం నుంచి మూడు కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వరకు బకాయిలు రావాల్సి ఉందని, 2023 ఫిబ్రవరి నుంచి ఒక్క నయాపైసా కూడా బకాయి చెల్లించకుండా విద్యుత్తు వాడుకుంటోందన్నది ఏపీసీపీడీసీఎల్ ఆరోపిస్తోంది. అనేకసార్లు నోటీసులు జారీ చేసినా దుర్గగుడి అధికారుల్లో స్పందన లేదని విద్యుత్ అధికారులు పేర్కొంటున్నారు.దీనికి సంబంధించిన బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఇవాళ ఉదయం చర్యలకు సన్నద్ధమవుతామని దుర్గగుడి ఈవోకు శుక్రవారం సాయంత్రమే ఏపీసీపీడీసీఎల్ ముందస్తు సమాచారం ఇచ్చింది. దుర్గగుడి అధికారులు మాత్రం తాము సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి అందిస్తున్నామని నెట్‌మీటరింగ్ కోరుతూ అనేకసార్లు లేఖలు రాసినా, నేరుగా మాట్లాడినా ఏపీసీపీడీసీఎల్ అధికారుల నుంచి చర్యలు లేవంటున్నారు.ఇంద్రకీలాద్రిలో ఆగిన విద్యుత్ సరఫరా: ఈ వ్యవహారం దేవస్థానం, విద్యుత్తుశాఖ మధ్య వివాదాస్పదంగా మారింది. ఇటీవల అమ్మవారి ఆలయానికి ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులు వచ్చిన సమయంలోనూ దేవస్థానం ఈవో, పాలకమండలి మధ్య చర్చ జరిగింది. పాతపాడులోని ఐదు ఎకరాల్లో కోట్ల రూపాయలను వెచ్చించి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం సౌరవిద్యుత్తు ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ వినియోగంలోకి తేవడానికే తీవ్ర జాప్యం జరిగింది. ఎట్టకేలకు సోలార్‌ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతోన్న విద్యుత్తును నున్నకు సమీపంలోని గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. దేవస్థానానికి సర్కిల్ 01 పరిధిలో ఒక హెచ్?టీ, 10 ఎల్?టీ 10సర్వీసులున్నాయి. ఈ సర్వీసుల ద్వారా విద్యుత్తు వినియోగించుకుంటున్నారు.

**దుర్గగుడి, విద్యుత్తుశాఖ మధ్య వివాదం**

ఒక మెగావాట్ సౌర విద్యుత్తు ప్లాంట్‌ను పాతపాడులో ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్తును 12 నెలలపాటు గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. ఆ తర్వాత సాంకేతిక కారణాలతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును పంపిణీ సంస్థ నమోదు చేయలేదు. ఇప్పుడు తమకు బిల్లు బకాయిలు ఉన్నాయనీ, చెల్లించాలంటూ తాఖీదులిచ్చారు. దుర్గగుడి, విద్యుత్తుశాఖ మధ్య వివాదం అంశం ఈనాడు-ఈటీవీ-భారత్? వెలుగులోకి తీసుకొచ్చింది.

**జనరేటర్ సహాయంతో సేవలు**

అమ్మవారి ఆలయ సందర్శనకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులతో పాటు ప్రభుత్వంలోని కీలక అధికారులు సైతం వివరాలపై ఆరా తీశారు. ప్రస్తుతానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అమ్మవారి ఆలయంలో దర్శనానికి జనరేటర్ సహాయంతో విద్యుత్తును కొనసాగిస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు చర్చలు జరుపుతున్నారనీ, సాయంత్రంలోగా ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉందని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం నుంచి తాజాగా ప్రకటన జారీ చేశారు.విజయవాడ దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేతపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని అధికారులను ఆదేశించారు. భక్తుల మనోభావాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యుత్ బిల్లు బకాయిల సమస్యపై మాట్లాడి పరిష్కరించుకోవాలన్న మంత్రి సూచించారు.

## న్యూ ఇయర్ వేళ దిల్లీలో భారీ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి...)

ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. 'మాదకద్రవ్యాలు మానసిక ఉద్దీపన పదార్థాల చట్టం(ఎన్?డీపీఎ), ఎక్సైజ్ మత్తు పదార్థాల నియంత్రణ చట్టం, జూద నిరోధక చట్టం ప్రకారం 285 మంది నిందితులను అరెస్టు చేశాం. అనుమానం ఉన్న మరో 504 మందిని ముందస్తు చర్యగా అదుపులోకి తీసుకున్నాం. వీరితో పాటు చెడు ప్రవర్తన కలిగిన (బీసీ) 116 మందిని కూడా అరెస్టు చేశాం' అని హేమంత్ తివారీ తెలిపారు. అలాగే ఇప్పటి వరకు పట్టుబడ్డ నిందితుల నుంచి రూ.2,30,990 నగదు, 310 మొబైల్ ఫోన్లు, 231 బైకులు, ఒక ఫోర్? వీలర్?ను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ వెల్లడించారు.

**పోలీసులపై దుండగుల కాల్పులు**

దేశ రాజధాని దిల్లీలోని నరేలా ప్రాంతంలో గురువారం కాల్పులు కలకలం సృష్టించాయి. విధుల్లో ఉన్న పోలీసులపై ఇద్దరు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆ ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని అఫ్జల్ అలియాస్ ఇమ్రాన్?, చందన్ అలియాస్ కాకుగా పోలీసులు గుర్తించారు. వీరు ఇదివరకే పలు నేరాలకు పాల్పడి, చెడు ప్రవర్తన కలిగిన వారిగా పోలీసు స్టేషన్లలో వీరిపై కేసులు నమోదయ్యాయి.

**అసలేం జరిగిందంటే**

గురువారం రోజు నరేలా, ఎన్?ఐటీ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ (పికెట్) నిర్వహిస్తున్న పోలీసులపై నిందితులిద్దరూ మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ప్రతీకారంగా పోలీసులు కూడా నిందితుల కాళ్లపై కాల్పులు జరిపి గాయపరిచారని అధికారులు తెలిపారు. గాయపడిన ఇద్దరు నిందితులను దగ్గర్లోని ఆర్?హెచ్?సీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. తర్వాత అక్కడి నుంచి బీఎస్?ఏ హాస్పిటల్?కు తరలించినట్లు వివరించారు. వారి నుంచి రెండు పిస్టళ్లు, మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనానంతో పాటు ఐదు ఖాళీ కార్ట్రిడ్జ్?లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**నిందితులపై కేసు నమోదు**


దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులపై పలు సెక్షన్లు, ఆయుధాల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగిపై చంపడానికి, దాడి చేయడానికి, విధుల నుంచి తొలగించడానికి చేసిన హత్యాయత్నంగా నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆయుధాల చట్టం కింద ఇంకా తదుపరి విచారణ జరుగుతోందని పోలీసులు వివరించారు.

## 40 శాతానికి బంగ్లాదేశ్ ముస్లింలు

- అసోం సీఎం హిమంత వ్యాఖ్యలు

**టి మీడియా ,డిసెంబర్ 27 , గువాహాటి :**

అసోం జనాభాలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2027లో జనాభా లెక్కల నాటికి రాష్ట్రంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లింల జనాభా ఏకంగా 40 శాతానికి చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏళ్ల తరబడి అనుసరించిన 'బుజ్జగింపు రాజకీయాల' వల్లే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని మండిపడ్డారు. గువాహాటిలోని శ్రీమంత శంకరదేవ కళాక్షేత్రంలో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు.2011 జనగణన నాటికి అసోంలో ముస్లింల జనాభా సుమారు 34 శాతంగా ఉందని, అందులో సుమారు 3 శాతం మంది స్థానిక అస్సామీ ముస్లింలను మినహాయిస్తే, బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా దాదాపు 31 శాతంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత జనగణనల నివేదికలను పరిశీలిస్తే అసోంలో ముస్లిం జనాభా సగటున 4 శాతం చొప్పున పెరుగుతోందన్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, 2027లో జగనణన నాటికి బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా సుమారు 40 శాతానికి చేరవచ్చని అంచనా వేశారు.



**నాగరికతకు ముప్పు**

అసోంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లిం జనాభా పెరగడం అనేది ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, నాగరికతకు సంబంధించిన సమస్య అని హిమంత స్పష్టం చేశారు. "మన సమాజాన్ని బలహీనపరిచేందుకు జరుగుతున్న కుట్ర ఇది. కాంగ్రెస్ పార్టీ అనుసరించిన బుజ్జగింపు విధానాల వల్ల దాదాపు 1.5 కోట్ల మందితో కూడిన ఒక 'కొత్త నాగరికత' (న్యూ సివిలిసాటిన్) క్రమంగా తయారైంది. ఇది అసోం సామాజిక, సాంస్కృతిక అస్థిత్వానికే ముప్పుగా పరిణమిస్తోంది. ఈ పరిణామాలు రాష్ట్ర భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**శంకర్-అజాన్ సంస్కృతి లేదు**

అసోం సాంస్కృతిక వారసత్వంపైనా సీఎం హిమంత స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తప్పుబట్టారు. "అసోంలో కేవలం శంకర్ దేవ్, మాధవ్ దేవ్ (ప్రముఖ వైష్ణవ గురువులు) వారసత్వం మాత్రమే ఉంది. ఇక్కడ 'శంకర్-అజాన్' (హిందూ-ముస్లిం మిశ్రమ సంస్కృతి) అనే భావన లేదు" అని తేల్చి చెప్పారు. చరిత్రలో అజాన్ ఫకీర్ ఉన్నప్పటికీ, ఆయన సేవలను ఆ కోణంలోనే చూడాలని సూచించారు. దాన్ని అసోం ప్రధాన సంస్కృతితో ముడిపెట్టకూడదని పరోక్షంగా వ్యాఖ్యానించారు.మొఘలులను ఓడించిన గొప్ప యోధుడు లచిత్ బోర్ఫుకాన్ గురించి కూడా సీఎం ప్రస్తావించారు. "లచిత్ బోర్ఫుకాన్ వారసత్వానికి సంబంధం లేని వ్యక్తులను ఆపాదించి మన పోరాటాన్ని బలహీనపరచకూడదు. మొఘలులను తరిమికొట్టిన ఏకైక వీరుడిగా లచిత్‌ను మనం చూడాలి" అని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించి, అనవసరమైన పాత్రలను ఇరికించే ప్రయత్నాలను ఆయన ఖండించారు. మొత్తానికి జనాభా మార్పులు, కాంగ్రెస్ విధానాలపై అసోం సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు.అసోం అసెంబ్లీ ఎన్నికల వేళ హిమంత బిస్వ శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అసోంలో జనాభా మార్పులపై ఆయన కొత్త చర్చకు దారితీశారు. రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక%-%సాంస్కృతిక అంశాలు మరోసారి కేంద్రబిందువుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఇరుకున పెట్టేందుకు ఈ అంశాలను ప్రచారాస్త్రాలు హిమంత బిస్వ శర్మ ఎంచుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.




## దరఖాస్తులను అధికారులు పట్టించుకోవడం లేదు

- నెలల తరబడి తిప్పిస్తున్నారు

**టి మీడియా ,డిసెంబర్ 27 , విజయవాడ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా పాలనలోనూ, సేవల పంపిణీలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ స్ఫూర్తితో పని చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడలో ఉన్న జిల్లా ఇరిగేషన్ కాంపౌండ్ రైతు శిక్షణ కేంద్రంలో మంత్రి ఆధ్వర్యంలో డీఆర్?సీ సమావేశం జరిగింది. గత డీఆర్?సీ సమావేశంలో లేవనెత్తిన వివిధ అంశాలపై తీసుకున్న చర్యలను చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సత్యకుమార్ అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియతో పాటు డీపీఆర్?ల సత్వర రూపకల్పనపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పథకాల అమలుతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ఎన్టీఆర్? జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని సత్యకుమార్ సూచించారు.రెవెన్యూ సేవల దరఖాస్తులను అధికారులు పట్టించుకోవడం లేదని, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ధ్వజమెత్తారు. మ్యుటేషన్, ఆన్‌లైన్ చేసేందుకు, పాస్ పుస్తకాలకు దరఖాస్తు చేసుకుంటే వాటి గురించి పట్టించుకోకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. పాసుపుస్తకాల మంజూరులో నందిగామ ఆర్డీవో రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో నిర్లిప్తంగా ఉన్నారని శుక్రవారం విజయవాడలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా సమీక్షా సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'మ్యుటేషన్‌కు సంబంధించిన ఫైళ్లు అసలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియడం లేదన్నారు. ఒక కేసులో 22ఏ జాబితా నుంచి భూమిని తొలగించేందుకు దాదాపు రెండేళ్లు పట్టిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయిన తనకే జగ్గయ్యపేట పారిశ్రామికవాడ స్థలాల కేటాయింపులో అధికారులు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. కొందరు తెరవెనుక వ్యవహారం చేస్తున్నారన్నారు. దీనిపై అధికారులు సైతం వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏపీఐఐసీ అధికారులు జవాబిస్తూ స్థలాల కేటాయింపు జరగలేదన్నారు.

**ఆ 9 గ్రామాలను విజయవాడ నగరపాలికలో కలపాలి**

గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలు వాటిపై తీసుకున్న చర్యలపై చర్చించారు. ఎన్ని అంశాలు పరిష్కారమయ్యాయి? వివిధ దశల్లో ఉన్నవి ఎన్ని? తదితర అంశాలను విశ్లేషించారు. పరిశ్రమలు, వైద్య ఆరోగ్యం, రహదారులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, శాంతిభద్రతలు, పోలీస్ కమిషనరేట్ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, జీవో నంబరు 30, పీఎం సూర్యఘర్‌పై సమీక్షించారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న 9 గ్రామాలను విజయవాడ నగరపాలిక పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. ఈ గ్రామాలను మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా వేధిస్తోందని, నగరానికి ఆనుకుని ఉండడంతో వేలాది మంది అక్కడ నివసిస్తున్నారని, కార్పొరేషన్‌లో కలిపితే అన్ని వసతులు సమకూరుతాయన్నారు.కలెక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ ఎ.కొండూరులో ప్రతి వారం నెఫ్రాలజిస్ట్ వైద్యసేవలు అందిస్తున్నామని, దీనికి సంబంధించి గిరిజన తండాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. కృష్ణాజలాల పంపిణీపై ట్రయల్ రన్ జరుగుతోందని, త్వరలోనే పూర్తి స్థాయిలో పంపిణీ చేస్తామని వివరించారు.

**టెండర్లు, డీపీఆర్‌లపై దృష్టి**

గత సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన 61 అంశాలకు సంబంధించి 11 అంశాలు పరిష్కారం అయ్యాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని,టెండర్ల ప్రక్రియతో పాటు డీపీఆర్‌ల రూపకల్పనపై దృష్టి సారిస్తున్నామన్నారు. 2023-24లో తలసరి ఆదాయం రూ.3.21లక్షలు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.4.17లక్షలు లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. జీడీపీ 2024-25లో రూ.94,561 కోట్లు కాగా 2025-26లో రూ.1,12,148 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.

**ప్రజాప్రతినిధులకు అంత తీరిక లేదా**

ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్, అన్ని శాఖల అధికారులు హాజరైన డీఆర్సీ సమావేశానికి జిల్లా నుంచి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాత్రమే హాజరయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్ సహా మిగిలిన ఆరుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధం లేని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ హాజరైనా ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు మాత్రం రాలేదు. జిల్లా అభివృద్ధికి కీలకమైన సమావేశానికి రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## ప్రతి 50 కిలోమీటర్లకు ఓ రైతు బజార్

### అన్నదాతలకు, సామాన్యులకు లాభం

**టి మీడియా ,డిసెంబర్ 27 , హైదరాబాద్ బ్యూరో :**

కూరగాయల రైతులకు బాసటగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రంలో కూరగాయలు, ఆకుకూరలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు తెలంగాణ వ్యాప్తంగా లోకల్ మార్కెట్లను ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించింది. వీటిని ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మండల కేంద్రాల్లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం పంటల సాగవుతున్న విస్తీర?ంలో 7%(11.91 లక్షల ఎకరాలు) మాత్రమే ఉద్యాన పంటలు పండిస్తుండగా 42.56 లక్షల టన్నుల దిగుబడులు ఉత్పత్తవుతున్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు కూరగాయలు పండించే రైతులను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా పండించిన కూరగాయలను నిల్వచేసుకునే సదుపాయం లేకపోవడం వల్ల ఏ రోజుకారోజే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఒక్కోసారి వాతావరణ పరిస్థితులు లేదా ఇంకే కారణాలవల్లయినా అమ్ముకోలేకపోతే అవి పాడైపోతున్నాయి. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సరైన మార్కెట్లు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు.

**కూరగాయల మార్కెటింగ్?పై అధ్యయనం**

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 36 రైతుబజార్లు ఉన్నాయి. ఇవి పట్టణాలు, నగరాల్లోనే ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు వాటిని తరలించేందుకు అధిక ధరలు చెల్లిస్తూ నష్టపోతున్నారు. రవాణా ప్రధాన సమస్యగా మారింది. వ్యవసాయశాఖకు చెందిన మార్కెట్‌యార్డుల్లోనూ కూరగాయల అమ్మకాలు జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించినప్పటికీ వాటిల్లో స్థలాభావం కారణంగా, షెడ్ల నిర్మాణం జరగలేదు. వీటన్నింటిని ద ృష్టిలో ఉంచుకుని కూరగాయల రైతులకు మేలు చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఓ కీలక నిర?యం తీసుకుంది. కూరగాయల మార్కెటింగ్‌పై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని కొండా లక్ష్మణ్ హార్టికల్చర్? యూనివర్సిటీని కోరింది.

**లోకల్? మార్కెట్ల ఏర్పాటుకు స్థలాల ఎంపిక**

విశ్వవిద్యాలయ అధికారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయల మార్కెటింగ్?పై అధ్యయనం చేశారు. అనంతరం ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. మార్కెటింగ్‌శాఖ ద్వారా మండల కేంద్రాల్లో లోకల్ మార్కెట్లను ఏర్పాటు చేయాలని, ఇవి రవాణాకు అనుకూలంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులను ఆనుకొని ఉండాలని సూచించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నడుస్తున్న లోకల్? మార్కెట్లను ఉదాహరించారు.ఒంటిమామిడి, అంకాపూర్, జగిత్యాల, జహీరాబాద్ తదితర చోట్ల ఇలాంటివి విజయవంతంగా నడుస్తున్నాయని వర్సిటీ అధికారులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కూరగాయలు అధికంగా పండించేటువంటి ప్రాంతాల్లో లోకల్ మార్కెట్ల ఏర్పాటుకు సంబంధించి స్థలాలను ఎంపిక చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్‌శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**లోకల్? మార్కెట్లతో ప్రయోజనాలు**

ప్రక ృతి విపత్తుల సమయంలో పంటను గోదాముల్లో నిల్వచేసుకోవచ్చు,50 కిలోమీటర్లకు ఒక లోకల్? మార్కెట్? పెట్టడం వల్ల రైతులకు మేలు.తాము పండించిన కూరగాయలను నిల్వచేసుకునే వెసులుబాటు కూరగాయలను స్థానికంగానే అమ్ముకోవచ్చు. తగ్గనున్న రవాణా ఖర్చులు.

**కూరగాయల సాగుకు చేయూత**

రాష్ట్రంలో కూరగాయల కొరతను అధిగమించేందుకు ఓ బ ృహత్తర కార్యక్రమం ద్వారా వాటి సాగును భారీఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర?యించిన విషయం తెలిసిందే. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును చేపట్టేందుకు వీలుగా రైతులకు సబ్సిడీ రూపంలో అందించేందుకు సంకల్పించింది. ఒక్కో ఎకరంలో ఆరుటన్నుల కూరగాయల ఉత్పత్తి ఖర్చును అంచనా వేసి అందులో 40 శాతం రైతుల అకౌంట్లలో జమ చేయనుంది. దీనికి సంబంధించిన కార్యాచరణ చేపట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ఉద్యానశాఖను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.35 లక్షల ఎకరాల విస్తీర?ంలో ఏటా 14.64 లక్షల టన్నుల కూరగాయలు ఉత్పత్తవుతున్నాయి. అగ్రి వర్సిటీ సర్వే ప్రకారం రాష్ట్ర అవసరాలకు ఏటా 26 లక్షల టన్నులు అవసరం.

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

(మొదటిపేజీ తరువాయి...)

వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది. మార్పులు చేర్పుల తర్వాత ప్రభుత్వం డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది.

**గ్రేటర్ విజయవాడ, తిరుపతి వాయిదా**

మరోవైపు గ్రేటర్ విజయవాడ, తిరుపతి ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జనగణన ముందు విలీనానికి ఇబ్బందులు ఉన్నాయని వాటి ఏర్పాటును వాయిదా వేశారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ, గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడలకు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డిలిమిటేషన్ చెయ్యకూడదని కేంద్ర ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను వాయిదా వేయాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చ జరిగిందని మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకుంటామని వివరించారు.రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్?లో 42మంది రైతులు మార్పు కోరారన్న మంత్రి, రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే రైతులు దరఖాస్తు చేసుకుంటే అవి మారుస్తామని స్పష్టం చేశారు. జరీబు, నాన్ జరీబు భూముల పై రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్?కు ఆదేశాలు ఇచ్చామని మంత్రి నారాయణ వెల్లడించారు. గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షంచనున్నారని, జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన ఇబ్బందులు ఉండడంతో సీఎం సమావేశం వాయిదా వేశారని మంత్రి తెలిపారు.

## ఆర్ఎస్ఎస్, బీజేపీ ఈ దేశానికి పట్టిన విషం

(మొదటిపేజీ తరువాయి...)

చంపిన వారు బెయిల్ పై బయటకి వచ్చేస్తారు.. వారికి ప్రశ్నించే వారు ఉండకూడదు.. కానీ ప్రజలకు నిరంతరం ప్రశ్నించడమే మార్గం లేదంటే మార్పు రాదు అని ప్రకాష్ రాజ్ ఆవేశంగా పిలుపునిచ్చారు. మెడికల్ కాలేజీలని ఏపీలో పి పి పి పేరుతో అమ్మడం ప్రజలకు నష్టం అని అసలు ప్రజలు ఎన్నికల్లో ఎవరిని బలపరచాలో నేర్చుకోవాలన్నారు.. కర్నాటకలోని బెంగళూరు లో 1007 ఎకరాల వ్యవసాయ భూమిని ఇది వరకు ఒకసారి ప్రభుత్వం ప్రైవేట్ వాళ్ళ చేతుల్లో పెట్టాలనుకున్నపుడు ప్రజలంతా కలిసి పోరాడి ఆపగలిగారని గుర్తు చేశారు. మీడియా కూడా అమ్ముడుపోయిందని ఎంతో కొంత ఇండిపెండెంట్ మీడియా పని చేస్తుందని చెప్పారు. సినిమాలు మీడియా ద్వారా 90 శాతం చెత్తను ప్రజల్లోకి పాలకులు ఎక్కిస్తున్నారని కేరళ ఫైల్స్ అనే సినిమా తీయించి స్వయంగా మోడీ యే రూ.కోట్లు ఖర్చు చేసి సినిమా చూడాలనే కాంపెయిన్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.. అబద్దాలతో భయాన్ని కలిగించే సామ్రాజ్యాన్ని దేశంలో పాలక శక్తులు నిర్మిస్తున్నాయని ప్రజలు అనునిత్యం పోరాడాలని ఈ వ్యవస్థ ను అర్థం చేసుకుని పోరాడేలా సీఐటీయూ వంటి సంస్థలు చేస్తున్నాయని అభినందించారు.

**ఒళ్ళు, భాష జాగ్రత్తగా ఉండాలి శివాజీ : ప్రకాష్ రాజ్**

ప్రకాష్ రాజ్ మరిన్ని విషయాలు మాట్లాడుతూ... 'ఆడవారి డ్రెస్సులపై శివాజీ చెత్తగా మాట్లాడారు%ాా%.ఆడవాళ్ళ మీద మీ మాటలు అహంకారంతో కూడినవి శివాజీ' అంటూ స్పందించారు. వేదికల మీద మాట్లాడేప్పుడు ఒళ్ళు భాష జాగ్రత్తగా ఉండాలన్నారు. అనసూయకు నా మద్దతు%ాా%.అని ప్రకాష్ రాజ్ స్పష్టం చేశారు. మహిళలను కుసంస్కారంతో చూసేవాళ్లకు ఆడవాళ్ళ అవయవాలు మాత్రమే కనిపిస్తాయి.. అని మండిపడ్డారు. ఐ బొమ్మ రవి దొంగతనం చేశాడు%ాా%. దొంగ%ాా%దొంగే%ాా%.? అంటూ స్పందించారు. టికెట్ల ధరలు పెరిగితే ప్రజలు సినిమాలు చూడొద్దు అని సలహా ఇచ్చారు.మావోయిస్టుల ఎన్‌కౌంటర్ పై ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ %ాా%. వారు ఎందుకు ఆలా మారారో తెలుసుకుని చర్చలు జరపాలి తప్ప టెర్రరిస్ట్ ల మాదిరి కాల్చేయడం ఏమిటని ప్రశ్నించారు.. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, అధ్యక్షులు మాజీ ఎమ్ ఎల్ ఏ ఎమ్ ఏ గఫూర్, అలిండియా సీఐటీయూ నాయకులు కందారపు మురళీ పాల్గొన్నారు.